మాజీ హోంమంత్రికి పరామర్శ

మాజీ హోంమంత్రి మహమూద్ అలీని పరామర్శిస్తున్న సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, మే 27 : మాజీ హోంమంత్రి మహమూద్‌అలీ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని గ్లెన్విల్డ్ మల్లా రెడ్డిబ్రెయిన్ దవా ఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ డ్డి మంగళవారం దవా ఖానకు వెళ్లి మహమూద్ అలీని పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అక్కడి వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అదేవిధంగా మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి కూడా మహమూద్ అలీని పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మహమూద్ అలీని పరామర్శిస్తున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి

రికార్డుల పారదర్శకత కోసం లైసెన్స్ సర్వేయర్లు

సర్వేయర్లకు కిట్లను అందజేస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల, మే 27 : ప్రభుత్వం భూమి హక్కుల రికార్డులను పారదర్శకంగా నిర్వహించేందుకు లైసెన్స్ సర్వేయర్లను నియమించిందని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం ఐడీవోసీలోని తన ఛాంబర్‌లో కలెక్టర్ ఆదేశాల మేరకు శిక్షణ పొందుతున్న లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ కిట్లను అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శిక్షణ పొందుతున్న అభ్యర్థులు ప్రాక్టికల్ పనితీరులో నైపుణ్యం కలిగి ఉండేం దకు, ఈ కిట్లు ఎంతగానో ఉప యోగపడతాయని చెప్పారు. శిక్షణ కార్యక్రమంలో థియిరీతో పాటు ఫీల్డ్ ట్రైనింగ్ కూడా ఉన్నందున, అభ్యర్థులు కష్టపడి నేర్చుకోవాలని సూచించారు. భూ భారతి చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ వంటి ప్రక్రియల్లో సర్వే మ్యాప్‌లు తప్పని సరిగా ఉండడంతో, గ్రామీణ ప్రాంతాల్లో లైసెన్స్‌డ్ సర్వేయర్ల ప్రాధాన్యత గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏడీ రామ్‌చందర్ పాల్గొన్నారు.

28న అథ్లెటిక్ క్రీడాకారుల ఎంపిక

వనపర్తి టౌన్, మే 27 : ఈ నెల 28న జిల్లా కేంద్రంలోని బాలకిష్టయ్య క్రీడాప్రాంగణంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపికలు ఉంటాయని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాకిటి శ్రీధర్, బోలమోని నర్సింహలు తెలిపారు. తెలంగాణ అథ్లెటిక్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని జింఖాన గ్రౌండ్స్‌లో జూన్ 2న జరుగనున్న 11వ రాష్ట్రసబ్‌జూనియర్ చాంపియన్‌షిప్ పోటీలకు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఆసక్తి గల క్రీడాకారులు ఉదయం 9 గంటల తమ వివరాలను నమోదు చేయాలని సూచించారు. అండర్-8 బాల, బాలికలు 2017, జూన్ 2- 2019 జూన్ 1 మధ్య జన్మించి ఉండాలని, అండర్-10 బాల బాలికలు 2015 జూన్ 2, 2017 జూన్ 1 మధ్య జన్మించి ఉండాలని, అండర్-12 విభాగంలో బాలబాలికలు 2013 జూన్ 2- 2015 జూన్ 1 మధ్య జన్మించి ఉండాలని చెప్పారు. అండర్-8 బాల బాలికలకు 60, 300 మీటర్ల పరుగుపందెం, టెన్నిస్ బాల్‌త్రో (స్టాండింగ్), స్టాండింగ్ బోర్డు జంప్, అండర్-10 బాల బాలికలకు 60, 300 మీటర్ల పరు గుపందెం, లాంగ్‌జంప్, కిడ్స్ జావెలింగ్, స్టాండింగ్ బోర్డుజంప్, అండర్-12 బాల బాలికలకు 60, 300 మీటర్ల పరుగుపందెం, లాంగ్‌జంప్, కిడ్స్ జావెలింగ్, స్టాండింగ్ బోర్డు జంప్ క్రీడా పోటీలను నిర్వహించి ప్రతిభ కన బ్చిన విద్యార్థులను రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. విద్యార్థులు జనన ధ్రువీకరణపత్రం(కులం, బర్త్ సర్టిఫికేట్) లేకుండా ఎంపికకు హాజరుకావొద్దని చెప్పారు. స్టేట్ ఎంట్రీ ఫీజ్ కూడా రూ.150 నుంచి రూ.200కు పెరిగిందన్నారు. వివరాలకు 9908629908, కోచ్‌లు షం షీర్ అలీ 9441353375, శ్రీకాంత్ 80961 15222 సంప్రదించాలని సూచించారు.

వృత్తి నైపుణ్యాల ఆవశ్యకత ఎంతైనా ఉంది

శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న విజయభాస్కర్

- రాష్ట్ర రీసోర్స్‌పర్సన్ విజయభాస్కర్

వనపర్తి టౌన్, మే 27 : మారు తున్న కాలాను గుణంగా ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలను పెంపొదించుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర రీసోర్స్‌పర్సన్, రాష్ట్ర పరిశీలకుడు విజయ బాస్కర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వబాలికల ఉన్నత పాఠశాలలో జిల్లాలోని ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో ఆయన అబ్జర్వర్‌గా, ఎస్‌సీఈఆర్‌టీ తరపున హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదవడం, రాయడం, విద్యాలక్ష్యాలను సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. డిజిట లైజేషన్ సాంకేతికత ఐసీటీ ఉపయోగించి విద్యార్థులకు ఆకర్షనీయంగా, ఆనందదాయకంగా, ఆహ్లాదకరంగా తెలుగును బోధించాలన్నారు. వేసవి శిక్షణ శిబిరం సమన్వయకర్త ఉమాదేవి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు అన్ని సౌకర్యాలను సమకూర్చినట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు శిక్షణ కార్యక్రమం జరు గుతుందన్నారు. ఈ శిక్షణలో తెలుగు, హిందీ, భౌతికశాస్త్రం సబ్జెక్టులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండో విడత శిక్షణశిబిరంలో పాన్‌గల్, వీపనగండ్ల, చిన్నంబావి, పెబ్బేరు, కొత్త కోట, మదనాపూర్, శ్రీరంగాపురం మండలాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులకు శిక్షణ కొనసాగుతుందని డీఈవో అబ్దుల్ ఘని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్పీలు సుధాకరాచారి, భాను చందర్, జయంత్‌రెడ్డి, రాజా డ్డి, నరసిం హస్వామి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు మున్సిపాలిటీలో ప్లాస్టిక్ రైడ్

స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ కవర్లతో మున్సిపల్ సిబ్బంది

పెబ్బేరు, మే 27 : మున్సిపాలిటీ సిబ్బంది సోమవారం పట్టణంలో విస్తృతంగా ప్లాస్టిక్ రైడ్ నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై తని ఖీలు చేశారు. నిబంధనలు అతిక్రమించిన పలు దుకాణాల యజమానులకు జరిమానాలు విధించారు. వారి నుంచి ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నిషేధించిన ప్లాస్టిక్ కవర్ల బదులు ప్రజలు బట్టసంచులు వినియోగించాలన్నారు. మొత్తం రూ. 9.200 జరిమానాల రూపంలో వసూలు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎన్విరాన్ మెంటల్ ఇంజినీర్ యోగేశ్‌కుమార్, సిబ్బంది జవాన్‌రాజు, కృష్ణ, సాయి, తిరుపతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

అయిజ, మే 27 : ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లి మెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా నోడల్ అధికారి హృదయరాజు సీఎస్, డీవోలను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ, హరిహర జూనియర్ కళాశాలల్లో జరు గుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆయన పరిశీలించారు. మాస్‌కాపీయింగ్ పాల్పడితే విద్యార్థుల తోపాటు సీఎస్‌లు, డీవోలు, అధ్యాపకులపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో సీఎ స్‌లు, డీవోలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

వడ్లు తడిచిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

గోపాల్‌పేటలో గోదాములను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

గోపాల్‌పేట, మే 27 : కొను గోలు కేంద్రాల్లో ఉన్న వడ్లు వర్షానికి తడిచి పోకుండా జాగ్రత్తలు తీసు కోవాలని కలెక్టర్ ఆదర్శ్‌సురభి ఆదేశించారు. మంగళవారం ఆయన మండలంలోని ఏదుట్ల గ్రామ ఐకేపీ కొను గోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. అకాల వర్షాలు పడు తుండడంతో కొనుగోలు కేంద్రంలో వడ్లు తడిచిపోకుండా టార్పాలిన్‌లు కప్పి తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తేమశాతం సరిపోయిన వడ్లు త్వరగా తూకం చేసి లారీల్లో ఎక్కించేం దకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లారీలు ఎక్కువగా వచ్చేవిధంగా చర్యలు తీసు కోవాలని హమాలీ సంఖ్య పెంచి ధాన్యం త్వరగా తరలించే విధంగా చర్యలు చేప ట్టాలని సివిల్‌సప్లై అధికారిని ఆదేశించారు. మండలంలో ఇంకా వరి కోతలు జరు గుతున్నాయని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనంతరం ఆయన మండల కేంద్రంలోని ఆధునిక వ్యవసాయ గోదా ములను తనిఖీ చేశారు. గోదా ముల్లో పడి ఉన్న పాత గన్నీ బ్యాగులను తరలించి ఖాళీ చేయించాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. ధాన్యాన్ని త్వరగా తరలిం చడం, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లతో మాట్లాడి జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం ఆయన మండలకేంద్రలోని తాసీల్దార్ కార్యాల యాన్ని తనిఖీ చేసి ఆయన భూ భారతిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష నిర్వ హించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న మండలంలో వచ్చిన భూ భారతి దర ఖాస్తులు జూన్ 2లోపు పరిష్కరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూ భారతిలో మొత్తం 573 దర ఖాస్తులు రాగా అందులో 246లకు నోటీసులు జారీ చేసినట్లు తాసీల్దార్ పాండు తెలిపారు. ఇందులో 155 సక్సెషన్ దర ఖాస్తులు ఉండగా మిగిలినవి సాదా బైనామా దర ఖాస్తులు ఉన్నాయి. స్పందించిన కలెక్టర్ తాసీల్దార్ ఆర్డీవో స్థాయిలో త్వరగా పరిష్కరించి మిగిలిన వాటిని కలెక్టర్ లాగిన్‌కు పంపించాలని ఆదేశించారు. జూన్2 వరకు భూభారతి దరఖాస్తులన్నీ పరిష్కరించి జూన్ 2వ తేదీన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసే విధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్ తాసీల్దార్ పాండూనాయక్, డీటీ తిల కెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రతిభా విద్యార్థులను సన్మానం

వనపర్తి టౌన్, మే 27 : ఇటీవల విడుదలైన పాలి సెట్, టీఎస్ఆర్ జేసీ ప్రవేశ పరీక్షల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ప్రతిభా కన బ్చిన విద్యార్థులను మంగళవారం కలెక్టర్ ఆదర్శ్ సురభి తన చాంబర్‌లో శాలువాతో సత్కరించారు. సాయి ప్రణవి రాష్ట్ర 118వ రాష్ట్ర ర్యాంకు, అక్షయ 133 రాష్ట్ర ర్యాంకు, శశిధర్ రాష్ట్ర 233వ ర్యాంకు, చరణ్ రాష్ట్ర 306 ర్యాంకును సాధించారని, శశిధర్ టీఎస్ఆర్ జేసీ ప్రవేశపరీక్ష ఫలితాల్లో రాష్ట్ర 23వ ర్యాంకు సాధించి ప్రతిభా కన బ్చినట్లు కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో విస్‌డమ్ అకాడమి డైరెక్టర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల అర్బన్, మే 27 : జిల్లాలో ఉన్న కొరియర్, హోమ్ సర్వీసెస్, ఫుడ్ డెలివరి, ఏసీ టెక్నిషియన్స్, డిజైనర్స్, వీడియో ఎడిటర్ తదితర వంటి వాటికి, ఈఎస్ఐ-పీఎఫ్ సౌకర్యం లేని వారు ఈ-శ్రమ్ పోర్టల్ కామన్‌సర్వీస్ సెంటర్‌లో నమోదు చేసుకొవాలని కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ మహేశ్‌కుమార్ మంగళూరం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్రమంలో అయన వివరిస్తూ అమేజాన్, ఫ్లిప్‌కార్ట్, జొమాటో, స్విగ్గి తదితర సంస్థలలో పనిచేసే వారిని కార్మికులుగా గుర్తిస్తూ ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలను వర్తింప చేస్తుందన్నారు. సందేహాలకు హెల్ప్ లైన్ నెంబర్ 14434కు సంప్రదించాలని ఆయన సూచించారు.

పూర్వవిద్యార్థులకు ఉపాధి నైపుణ్యశిక్షణ

వనపర్తి టౌన్, మే 27 : గురుకుల పాఠశాలలో పదోతరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి శిక్షణ కోసం దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 19-25 ఏండ్ల మధ్య ఉండాలని చెప్పారు. వివరాల కోసం 9440417055 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

అంటువ్యాధులపై అవగాహన కల్పించాలి

పాన్‌గల్, మే 27 : అంటువ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండల వైద్యాధికారి చంద్రశేఖర్, డాక్టర్ తారశశాంక్ అన్నారు. మంగళవారం మండలంలోని తెల్లరాళ్లపల్లి, కేతేపల్లి గ్రామాల్లోని గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను పరి శీలించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో సీహెచ్‌వో రామయ్య, సిబ్బంది సంతోషి, సరళ, లక్ష్మి, రుక్మిణి, చంద్రమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి

పాన్‌గల్, మే 27 : మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన ఓరే శివ (21) మంగళూరం అనుమానాస్పదస్థితిలో మృతిచెందారు. హెడ్‌కాన్‌స్టేబుల్ రోషయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుర్వ శివ హైదరాబాద్‌లోని బీఎన్ డ్డినగర్‌లో కార్ల మెకానిక్‌గా గత కొంత కాలంగా పనిచేస్తున్నాడు. శివ అవివాహితుడని, ఈనెల 24న హైదరాబాద్ నుంచి పని మీద గ్రామానికి వచ్చాడని, ఇంట్లో అందరితో కలిసి మెలిసి ఉన్నారన్నారు. 25న ఇంటినుంచి బయటికి బయలుదేరి వెళ్లాడని తెలిపారు. అప్పటినుంచి శివ ఇంటి రాకపోవడంతో కుటుంబస భ్యులు ఫోన్‌చేసి రింగ్ లిఫ్టు చేయక పోవడం, తెలిసినచోటల్లా వెతికినా కనిపిం చలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం గ్రామశివారులోని వ్యవసాయ పొలంలోని వేప చెట్టుకు ఉరేసుని ఆత్మహత్య చేసుకున్నట్లు కనిపించారని తెలిపారు. మృతుడి తండ్రి నాగేంద్రం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చట్టాలను తెలుపడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్‌జడ్జి కళార్చన

శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి కళార్చన

వనపర్తి టౌన్, మే 27 : రాజ్యాంగ చట్టాలను సమాజానికి తెలుపడంలో ఉపాధ్యాయులపాత్ర కీలకమని ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కళార్చన అన్నారు. మంగళూరం జిల్లా కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న వేసవికాల బోధన అభ్యసన వృత్యాంతర నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయపోగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమెముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావం, ఈ సంస్థలో పొందే ప్రయోజనాలను తెలియపరుస్తూ బాల్య వివాహాలను అరికట్టాలని, బాల్య వివాహాల నిరోధకచట్టం, పోక్సోయాక్ట్, మోటార్ వాహనాల చట్టం, మానవ అక్రమరవాణా చట్టం, మహిళలు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గాను ఫక్షష్ యాక్ట్ 2013, డ్రగ్స్ , మత్తు పదార్థాలు వీటన్నిటిపై అవగాహన కలిగి సమాజంలో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే పాత్రలో ఉపాధ్యాయులు కీలకమని తెలిపారు. మే 31వ తేదీన నిర్వహించే పోగాకు వ్యతిరేక దినోత్సవం అవగాహన ప్రతిజ్ఞను విధిగా పాటించినట్లు చెప్పారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కల్పిస్తున్న ఎటువంటి ఫీజు చెల్లించుకుండా ఉచితన్యాయ సహాయం పొందాలన్నారు.

కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్‌లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య, అసిస్టెంట్ శ్రీదేవి, నిర్వాహకులు, ఉపాధ్యాయులు సుదర్శన్‌రావు, పారా లీగల్ వాలంటరీ ప్రతాప్‌రెడ్డి, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నమ్మకం కలిగేలా విధులు నిర్వర్తించాలి

మాట్లాడుతున్న ఎస్పీ రావుల గిరిధర్

- వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్

అమరచింత, మే 27 : న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు నమ్మకం కలిగేలా పోలీసులు తన విధులను నిర్వర్తించి సత్వర పరిష్కారం చూపాలని ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. మంగళూరం ఆత్మకూర్ మండలంలోని దిగువ జూరాల జెన్‌కో అతిథిగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన జిల్లాలోని పోలీసుస్టేషన్ల వారిగా స్వీకరించిన ఫిర్యాదుల నెలవారి నేరాల సమీక్ష సమావేశానికి ఎస్పీ పోలీసు వర్టికల్స్, 100 డయల్, బ్లూకోర్ట్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, బీట్ సిస్టం వాటిపై పోలీసు అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పోలీసు అధికారులు నిత్యం గ్రామాలను సందర్శించి ప్రజలతో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని సూచించారు. అలాగే వివిధ సమస్యలతో న్యాయం చేయాలని పోలీసుస్టేషన్‌కు వచ్చే బాధితులు ఫిర్యాదులపై వేగంగా విచారణ చేసి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసు కొని పోలీసులాంటే ప్రజలకు నమ్మకం పెరిగేలా పని చేయాలని సూచించారు. అలాగే జిల్లాలోని పోలీస్‌స్టేషన్ల పరిధిలో జరిగిన రోడ్డుప్రమాదాల కేసులు, గ్రేవ్ కేసులను క్షుణ్ణంగా పరిశీలించి విచారణలో పోలీసులు ఎలా సమాచారం సేకరించారో తదితర వాటిపై అధికారులను అడిగి తెలుసుకుని, ప్రతిరోజూ పోలీసుస్టేషన్‌ల్లో సిబ్బంది పనితీరుతో పాటు, సమయపాలన పాటించేలా చూడాలన్నారు. అలాగే పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులపై గౌవరంగా ప్రవర్తించేలా చూడాలన్నారు. అలాగే డ్రంకెన్‌డ్రైవ్, మైనర్‌డ్రైవింగ్, కేసులు, బ్లూకోర్ట్, డయల్ 100, కోర్టు డ్యూటీ కేసులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి ఒకసారి జరిగిన తప్పులను మరోసారి కాకుండా చూడాలన్నారు. అప్పుడే నేరాల నియంత్రణ కోసం పోలీసువ్యవస్థ చేస్తున్న కృషి ఫలిస్తుందని ఎస్పీ సూచించారు. సమావేశంలో డీసీఆర్బీ డీఎస్పీ ఉమామ హేశ్వరరావు, డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఆత్మకూర్ సీఐ శివకుమార్, కొత్త కోట సీఐ రాంబాబు, వనపర్తి సీఐ కృష్ణయ్య, ఆత్మకూర్, అమరచింత ఎస్సైలు నరేందర్, సురేశ్‌తో పాటు జిల్లాలోని ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

- అరోగ్య శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి

గ్రామీణ ప్రథమ చికిత్స కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారి

గద్వాల అర్బన్, మే 27 : గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి తప్పా తమస్థాయికి మించి వైద్యం చేయరాదని ఆరోగ్యశాఖ అధికారి మధు సూదన్ డ్డి గ్రామీణ వైద్యులకు సూచించారు. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి సిద్ధప్ప అదేశాల మేరకు మంగళవారం కేటిదొడ్డి మండలంలోని నందిన్నె గ్రామంతో పాటు ఆయా గ్రామాల్లో ప్రథమ చికిత్స కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. అధికడోస్ యాంటీబయాటిక్ మందులు, స్టెరాయిడ్ తదితర మందులను గుర్తించి చికిత్స కేంద్రాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులు డాక్టర్ సింబల్, ప్లస్‌మార్కు, అధిక యాంటీ బయోటిక్ మందులు, స్టెరాయిడ్ మందులు రోగులకు రాయకుడదని సూచించారు. అలాగే గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు సంబంధించి రోగాలపై అవగాహన కల్పించి ప్రభుత్వ దవా ఖానకు రెఫర్ చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నరసయ్య ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా ?

ఉండవెల్లి పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచులు అరెస్టయిన దృశ్యం

అలంపూర్ చౌరస్తా, మే 27 : గ్రామాభివృద్ధి కోసం పనులు చేసిన పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులు చేయడం సరికాదని మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు లోకేశ్వర్ డ్డి, శేషన్‌గౌడ్ అన్నారు. మంగళవారం సర్పంచులసంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఇంటి ముట్టడికి మాజీ సర్పంచుల సంఘం పిలుపు ఇవ్వడంతో ఉండవల్లి పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను ప్రభుత్వం మంజూరు చేయకుండా అక్రమ అరెస్టు చేస్తూ మాజీ సర్పంచులను ఇబ్బందులను గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలన్నారు.

అలంపూర్‌లోపోలీస్ స్టేషన్‌లో మాజీ సర్పంచులు

మాజీ సర్పంచుల అరెస్టు

అలం పుల్, మే 27 : గ్రామ పంచాయతీ సర్పంచుల పెండింగ్ బిల్లుల పరిష్కరానికి చలో సెక్రటరీయేట్ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు వెళ్తున్న మండలంలోని ఊట్కూరు, సుల్తానాపురం, మాజీ సర్పంచులను అలం పుల్ పోలీసులు మంగళూరం ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం వారిని పోలీసులు విడుదల చేశారు.

అయిజలో..

అయిజ, మే 27 : పంచాయతీల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని మాజీ సర్పంచుల మండలాధ్యక్షుడు హన్మంతుడ్డి అన్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మంగళూరం చలో సెక్రటరేట్‌కు వెళ్తున్న అయిజ మండలంలోని గుడుదొడ్డి, మేడి కొండ గ్రామాల మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం స్వంత పూచీకత్తు పై వారిని పోలీసులు విడుదల చేశారు. కార్యక్రమంలో తిప్పా డ్డి తదితరులు ఉన్నారు.

అయిజ పోలీస్‌స్టేషన్‌లో మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు హన్మంతురెడ్డి, మేడికొండ మాజీ సర్పంచ్ తిప్పారెడ్డి

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, మే 27 : పేదప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అందించే సహాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ధరూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అనారోగ్యానికి గురై వివిధ దవఖానల్లో చికిత్స పొందిన 18 మంది సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అంద జేశారు.

కల్యాణలక్ష్మి పథకం వరంలాంటిది

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

ఎల్‌వోసీని అందజేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మదనాపురం, మే 27 : కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడ పిల్లలకు వరం లాంటిదని ఎమ్మెల్యే మధుసూదన్ డ్డి అన్నారు. మండలానికి సంబంధించి ఆయా గ్రామాలకు చెందిన 47 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, ఎల్‌వోసి, సీఎంఆర్ఎఫ్‌ఫండ్ చెక్కులను మంగళవారం ఎంపీడీవో కార్యాయలంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా అంద జేశారు. కార్యక్రమంలో మార్కెట్‌చైర్మన్ ప్రశాంత్, తాసీల్దార్ మోహన్, ఎంపీడీవో ప్రసన్నకుమారి, నాయకులు జగదీష్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

ధాన్యం మూడురోజుల్లోగా క్లియర్ చేయాలి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

పాన్‌గల్, మే 27 : వరి కొను గోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని మూడురోజుల్లోగా క్లియర్ చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులు, కేంద